بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 06.09.2019 (Telugu)**

## ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప బద్రి అనుచరులైన హజ్రత్ ఉబాదహ్ బిన్ సామిత్ రజియల్లాహు అన్‌హు సద్గుణముల విశ్వాసభరిత ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 06.09.2019 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మోర్డన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. గత ఖుత్బాలో హజ్రత్ ఉబాదహ్ బిన్ సామిత్ సద్గుణములను ప్రస్తావించితిని. పూర్తి కానందున వారి గురించి మరి కొన్ని సంఘటనలు, హదీసులను ప్రస్తావించుచున్నాను. అబ్దుల్లాహ్ బిన్ ఉబై చెప్పినందున వారి మిత్రపక్షము యూదుల తెగ బనూ ఖైన్‌ఖా వారు ముస్లిములతో యుద్ధము చేసిరి. హజ్రత్ ఉబాదహ్ కూడ వారికి మిత్రపక్షముగా యుండిరి. కాని యుద్ధ పరిస్థితి వలన వారు (రజి) అల్లాహ్, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రీతి కొరకు ఈ తెగ నుండి దూరమైనారని చరిత్రలో వ్రాసి వున్నది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. బదర్ యుద్ధము ముగిసిన తర్వాత ముస్లిములు బలహీనులుగా, ఆయుధముల లేమితనముతో వున్నను అల్లాహ్ తఆలా ముస్లిములకు ఖురైషీల పెద్ద క్రూరమైన సైన్యముపై విజయము ప్రసాదించెను, మక్కా పెద్ద పెద్ద నాయకులు మృతి చెందినందున యూదులలో అంతర్గతంగా అసూయ అగ్ని రాజుకొనెను. వారు బహిరంగంగా ముస్లిములకు వ్యతిరేకంగా మారిరి. ఖురైషీల సైన్యమును ఓడించుట గొప్ప విషయము కాదు. మాతో యుద్ధము జరిగినచో యుద్ధమేమిటో మేము చూపిస్తామని బహిరంగంగా మాట్లాడడం మొదలు పెట్టిరి. తుదకు ఒక సమావేశములో వారు స్వయాన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమక్షమున ఇలాగే మాట్లాడిరి. యూదులు సాధారణ బెదిరింపుల వరకు పరిమితం కాక ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చుటకు కూడ ప్రాణాళికలు రచించడం మొదలు పెట్టిరి. బదర్ యుద్ధము తర్వాత యూదులు బహిరంగంగా దుష్టత్వమునకు పాల్పడడం మొదలు పెట్టిరి. ఎందుకనగా యూదులలో అందరికంటే బలముగా, వీరులుగా బనూ ఖైన్‌ఖా తెగస్తులుండిరి. కావున మొట్టమొదటగా వీరే వాగ్దానభంగమునకు పాల్పడిరి. అందుకే చరిత్రకారులు ఇట్లు వ్రాసిరి. వారికి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మధ్య జరిగిన ఒప్పందమును మదీనా యూదులలో మొట్ట మొదటగా బనూ ఖైన్‌ఖా ఉల్లఘించెను. బదర్ తరువాత వారు చాలా దుష్చర్యలకు పాల్పడిరి. బహిరంగంగా అసూయ, ఆగ్రహానికి పాల్పడుచుండిరి. ఇటువంటి చర్యలకు వారు పాల్పడినను ముస్లిములు తమ ప్రవక్త ఆదేశముల వలన అన్ని రకాలుగా సహనము పాటించిరి. తమ వైపున ఎలాంటి దాడికి పాల్పడలేదు. వాస్తవానికి హదీసులో ఇట్లు గలదు. యూదులతో జరిగిన ఈ ఒప్పందము తరువాత ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యూదులతో ప్రత్యేకంగా వ్యవహరించేవారు. మంచిగా, కరుణామయంగా వ్యవహరించినను యూదులు దుష్చర్యలకు పాల్పడేవారు. తుదకు యూదుల వైపు నుండే యుద్ధము మొదలైనది. దీని పూర్వపరాలు ఇలా యున్నవి. ఒక ముస్లిం మహిళ ఒక యూదుని దుకాణములో వస్తువుల కొనుగోలుకు వెళ్ళెను. దుష్టులైన కొందరు యూదులు ఆ దుకాణములో కూర్చొని వుండిరి. వారు ఆమెను తీవ్ర మానసిక వేదనకు గురి చేసిరి. స్వయంగా దుకాణాదారుడు ఆమెకు తెలియకుండానే ఆమె క్రింది దుస్తులను ఏదో ఒక వస్తువుకు కట్టివేసెను. వారి దుష్చర్యల వలన ఆ మహిళ అక్కడి నుండి

వెళ్ళిపోవుటకు నిలబడినప్పుడు ఆమె దుస్తులు ఊడిపోయెను. అప్పుడు ఆ దుకాణాదారుడు, అతని స్నేహితులు గట్టిగా నవ్విరి. ముస్లిం మహిళ సిగ్గుతో గట్టిగా అరిచి సహాయము కోరెను. దైవికముగా ఒక ముస్లిం అక్కడే వుండెను. అతడు ఎగిరి అక్కడికి చేరుకొనెను. అక్కడ పరస్పరం జగడము మొదలయ్యెను. ఈ ఆందోళనలో దుకాణాదారుడైన యూదుడు హతమయ్యెను. కావున నలు వైపుల నుండి ఆ ముస్లింపై ఖడ్గములతో దాడి చేయబడెను. స్వాభిమానము గల ఆ ముస్లిం అక్కడే ప్రాణాలు కోల్పోయెను. ముస్లిములకు ఈ సంఘటన తెలియగా వారు కూడ జాతీయపరంగా ఆగ్రహానికి లోనైరి. మరో వైపు యూదులు ఈ సంఘటనను అసరాగా చేసుకొనదలచి ఏకమై సమూహంగా దాడి చేయదలచిరి.

ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలియగా బనూఖైన్‌ఖా నాయకులను పిలిపించుకొని వారితో ఇట్లనిరి. ఈ పద్ధతి మంచిది కాదు. మీరు ఇటువంటి చర్యలకు పాల్పడకూడదు, దేవునితో భయపడుము. వారు విచారము వ్యక్తము చేసే బదులు వారి ఎదుట అతి గర్వానికి పాల్పడుచు బదర్ విజయము వలన అహంకారానికి లోనకాకుము. మాతో ఎదురు పడినచో మీకు తెలుస్తుందని హెచ్చరించిరి. కావున తప్పనిసరి పరిస్థితిలో వారు సల్లల్లాహు అలైహి విసల్లం అనుచరులను తీసుకొని బనూ ఖైన్‌ఖా కోటకు చేరుకొనిరి. బనూ ఖైన్‌ఖా తమ కోట ద్వారములు మూసుకొని లోన కూర్చొనిరి. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని చుట్టుముట్టిరి. పదిహేను రోజులు ఇలాగే గడిచిపోయినవి. తుదకు బనూఖైన్‌ఖా శక్తి, గర్వము తగ్గినప్పుడు వారి ధనము ముస్లిములది, కాని వారి, వారి భార్యా పిల్లల ప్రాణాలపై ముస్లిములకు ఎలాంటి హక్కు వుండదనే నిబంధనతో తమ కోట ద్వారములు తెరిచిరి. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ నిబంధనను అంగీకరించిరి. కాని మూసా శాసనము ప్రకారము వారందరు మరణ శిక్షణకు అర్హులైరి. వాస్తవానికి వాగ్దానభంగమునకు పాల్పడిన ఈ శత్రు తెగను మదీనాలో వుంచుట ప్రక్కలో పామును పెంచినట్లగును. ఇంకా ముఖ్యమైన విషయమేమనగా ఔస్, ఖజ్‌రజ్‌లోని దాంబికుల ఒక వర్గము ఇంతకు ముందు నుండే మదీనాలో వుండెను. కావున బనూఖైన్‌ఖా మదీనాను వీడి వెళ్ళిపోవాలని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తీర్మానించిరి. వారి నేరములు, అప్పటి పరిస్థితులను బట్టి ఈ శిక్ష చాలా చిన్నదే. ఎందుకనగా బనూఖైన్‌ఖా ఆస్తి పాస్తులు భూములు, తోటల రూపంలో లేకుండెను. కావున బనూఖైనఖా ఎంతో ప్రశాంత వాతావరణములో మదీనాను వీడి సీరియా వైపు వెళ్లిపోయిరి. వారు బయలు దేరుటకు తగిన ఏర్పాట్లు చేయుట, పర్యవేక్షించు బాధ్యత మనము ప్రస్తావించుటకుంటున్న హ్రజత్ ఉబాదహ్ బిన్ సామిత్‌నకు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అప్పగించిరి. కావున కొన్ని మైళ్ళ వరకు ఉబాదహ్ బిన్ సామిత్ వారి వెనుక వెళ్లిరి. వారిని సురక్షితంగా అక్కడి నుండి పంపించి వారు తిరిగి వచ్చిరి. తమకు ఇచ్చిన మూడు రోజుల గడువును కొంత పెంచాలని యూదులు ఉబాదహ్ బిన్ సామిత్‌ను కోరిరి. కాని వారి విన్నపమును ఉబాదహ్ ఒప్పుకోక మీకు ఒక్క క్షణం కూడ గడువు పెంచిరాదని చెప్పిరి.

వలసదారులలో ఎవరైనా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చినప్పుడు అతనికి పవిత్ర ఖుర్‌ఆన్ నేర్పించాలని, ధార్మిక బోధ అందించాలని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాలో ఒకరికి అప్పగించేవారు. ఇలా ఒకసారి ఒక వ్యక్తిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు అప్పగించిరి. అతడు తన కుటుంబ సభ్యుల వద్దకు తిరిగి పోవుచున్నప్పుడు అతడు నాకొక బాణము కానుకగా ఇచ్చెను. కనుక ఈ విషయము గురించి నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను సందేహమడిగితిని. వారిట్లనిరి. అగ్ని కడియము నీ మెడలో వేయాలని నువ్వు ఆశించుచున్నచో దానిని తీసుకొనుము. వ్యక్తిగతంగా పవిత్ర ఖుర్‌ఆన్

బోధించుచు ఆదాయము పొందుచున్న వారికి ఇందులో మార్గదర్శనము గలదు.

హజ్రత్ రాషిద్ బిన్ హుబైస్ ఇట్లనిరి. ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉబాదహ్ బిన్ సామిత్‌ను పరామర్శించడానికి వారి వద్దకు వెళ్ళిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నా సమాజములో అమరులు ఎవరో మీకు తెలుసా? అనుచరులు ఒకరు మరొకరిని చూడసాగిరి. హజ్రత్ ఉబాదహ్ వారితో ఇట్లనిరి. నాకు ఆసరా ఇచ్చి నన్ను లేపి కూర్చొనబెట్టండి. కావున ప్రజలు వారిని కూర్చోబెట్టిరి. హజ్రత్ ఉబాదహ్ ఇట్లు వేడుకొనిరి. అమరులు ఎవరని మీరు ప్రశ్నించిరి. ధైర్యము, నిలకడతో ఎదురించి పుణ్యమును ఆశించువాడు అమరుడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇలా అయినచో నా సమాజములో అమరులు చాలా తక్కువుందురు. అనంతరం వారిట్లనిరి. అల్లాహ్ తఆలా మార్గములో హతమైన వాడు అమరుడు, మహమ్మారి వ్యాధితో మరణించు వాడు అమరుడు. నీళ్ళలో మునిగి చనిపోయిన వాడు కూడ అమరుడే. కడుపు నొప్పితో మరణించు వాడు కూడ అమరుడే. బాలింత చని పోయినచో ఆమె సంతానము ఆమెను స్వర్గమునకు తీసుకెళ్ళును. ఇంకా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరని హజ్రత్ అబూహురైరహ్ (రజి) తెలిపిరి. అమరులు ఐదు రకాలు. (1) మహమ్మారితో చని పోవు, (2) కడుపు నొప్పితో చనిపోవు, (3) మునిగి మరణించు, (4) నలిగి మరణించు, (5) అల్లాహ్ మార్గములో హతమగు వారు అమరులే.

ఒకమారు హజ్రత్ ఉస్మాన్ హజ్రత్ ముఆవియా ఫిర్యాదు వలన హజ్రత్ ఉబాదహ్ బిన్ సామిత్‌ను సీరియా నుండి మదీనాకు తిరిగి రప్పించిరి. హజ్రత్ ఉబాదహ్, హజ్రత్ ఉస్మాన్ వద్దకు చేరుకొన్న తర్వాత ప్రజలనుద్దేశించి ఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లన్నట్లు నేను విన్నాను. మీకు ఇష్టము లేని విషయములను మీకు తెలుపునటువంటి వ్యక్తులు నా తర్వాత మీకు కలుస్తారు. మీకు నచ్చినటువంటి విషయములను మీరు ద్వేషించాలని చెప్పుదురు. కావున అల్లాహ్‌కు అవిధేయుడైన వ్యక్తికి విధేయత వహించకుము. మీరు తమ అల్లాహ్ నియమించిన హద్దులు దాటరాదు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. హజ్రత్ ఉమర్ హయాంలో కూడ ఒకసారి హజ్రత్ ఉబాదహ్ బిన్ సామిత్‌నకు హజ్రత్ ముఆవియాతో విభేదాలు ఏర్పడినట్లు గత ఖుత్బాలో ప్రస్తావించబడెను. అప్పుడు అమీర్ ముఆవియాను నువ్వు వీరిని ప్రశ్నించవలసిన అవసరం లేదు. వీరు బోధించే విషయములలో వీరికి పూర్తి స్వేచ్ఛ కలదని హజ్రత్ సూచించిరి. కాని హజ్రత్ ఉస్మాన్ హయాంలో మరల ఇలా జరిగినప్పుడు హజ్రత్ ఉస్మాన్ వారిని తిరిగి రప్పించిరి. హజ్రత్ ఉబాదహ్ గొప్ప స్థాయి గలవారు. వారు కొన్ని విషయములను విశ్లేషించే స్థోమత కలిగి వుండిరి. వారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి నేరుగా వినిరి. అందుకే వారు విభేదించేవారు. కాని ఇలా విభేదించుట ప్రతి ఒక్కరికి తగదు. పవిత్ర ఖుర్ఆన్, హదీస్ నుండి స్పష్టమైన నిదర్శనము లేనిదే ఇలా చేయకూడదు. ఇంకా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఉపదేశములు కూడ గలవు. ఇందులో గుర్తుంచుకోవాల్సిన ముఖ్య విషయమేమనగా అల్లాహ్ తఆలా నియమించిన హద్దులు దాటకూడదు. వాటి పరిధిలో వుండవలెను. ఇదే విషయమును ప్రతి అహ్మదీ గుర్తుంచుకోవలెను. విధేయత పరిధి కూడ దాటకూడదు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇప్పుడు నేను కొందరు మృతులను ప్రస్తావింతును. వారి జనాజ నమాజ్ కూడ చదివింతును. మొదటి వారు సయీద్ సూఖియా సీరియా నివాసులు. 18 ఏప్రిల్ తేదీన మృతి చెందిరి. انا للہ وانا الیہ راجعون మృతుడు సీరియా జమాఅత్‌లో మంచి వినమ్రులు, విధేయులైన సభ్యులు.

రెండవ జనాజ గౌ॥ అత్తయ్యబ్ అల్‌ఉబైదీ తియూన్స్ గారిది. 26 జూన్ తేదీన 70 సం॥ల వయసులో మృతి చెందిరి. اناللهوانااليهراجعون వీరు తమ ప్రాంతములో ఏకైక అహ్మదీయులు. జమాఅత్‌తో పాటు వర్తమాన ఇమామ్‌ను చాలా ప్రేమించేవారు. ఖిలాఫత్ పట్ల గొప్ప అభిమానులు కూడ.

మూడవ జనాజ గౌ॥ అమ్తుష్షకూర్ గారిది. వీరు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహ్మహుల్లాహ్ ప్రథమ కుమార్తె. 3 సెప్టెంబర్ తేదీన 79 సం॥ల వయసులో వీరు మృతి చెందిరి. اناللهوانااليهراجعون

అల్లాహ్ తఆలా వీరిని కరుణించి క్షమించుగాక! వారి పిల్లలు, తర్వాతి తరాలు కూడ ఖిలాఫత్, జమాఅత్ పట్ల ఎల్లప్పుడు విశ్వసనీయ సంబంధము కొనసాగించుటకు అనుగ్రహింపబడుదురు గాక!

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
| --- | --- |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |